# అనాత్మ దూరమైనప్పుడు ఆత్మ సర్వత్ర గోచరిస్తుంది

సత్యం మాతా పితా జ్ఞానం ధర్మో భ్రాతా దయా సఖా
శాంతిః పత్నీ క్షమా పుత్రః షడేతే జన బాంధవాః

ప్రేమస్వరూపులారా!

ఈ జగత్తునందు భౌతికమైన తల్లితండ్రులు, భౌతికమైన సోదరీసోదరులు భౌతికమైన భార్యాబిడ్డలు ఉండటం సహజము. కానీ, ఆధ్యాత్మికంగా నిత్యసత్యమైన పవిత్రమైన శాశ్వతమైన నివృత్తియైన సంబంధము ప్రతి మానవుడు అభివృద్ధి గావించుకోవాలి. నిజముగా మన తల్లి ఎవరు? ఈ శరీరమును పెంచి అభివృద్ధి పరచినదా తల్లి? ఆ తల్లి కొంతకాలమునకు కనుమరుగు కావచ్చు. మూడుకాలములయందు ఉండే తల్లి, సత్యం. జ్ఞానమనగా 'అద్వైతదర్శనం జ్ఞానం'. రెండుకాదు, ఒక్కటే అనేదే జ్ఞానం. అదే మన తండ్రి. ధర్మా భ్రాతా. ధర్మమే మనకు సోదరుడు. దయనే మన సోదరి. శాంతం పత్ని. క్షమా పుత్ర. ఈ ఆరు రకములైన సంబంధములే ప్రతి మానవునకు సరియైనవి.

**పరమాత్మ ప్రేమను ధరణిలో జనులకు**
**ప్రవహింపజేయుటే పరమభక్తి**
**ప్రతిమానవుండును బ్రతికి తానుండుట**
**స్వార్థంబునకు కాదు సంఘసేవ**
**చేయుటకేయన్న శ్రేష్ఠ భావంబుతో**
**మెలగుచుండిన మేలు కలుగు**
**మరచియు తనుతాను మానవ సేవకు**
**అంకిత మొసగుటే ఆత్మతృప్తి**
**నిష్కళంకపు ప్రేమను నిలిపి హృదిని**
**సకల జీవుల కుపకృతి సలుపకున్న**
**పుట్టి ఫలమేమి నరుడుగా పుడమియందు**

sri sathyasai vachanamrutam

**ఇంతకన్నను వేరెద్ది యెరుక పరతు**
**సాధుసద్గుణగణ్యులౌ సభ్యులార!**

ఆత్మానంద నిమిత్తము, ఆత్మాన్వేషణ నిమిత్తము, ఆత్మసంయోగ నిమిత్తము, ఆత్మసందర్శన నిమిత్తము మానవుడు అనేక విధములైన సాధనలు సల్పుతున్నాడు. నవవిధ మార్గములైన చర్యలందు ప్రతి మానవుడు దివ్యత్వము పొందే నిమిత్తము, పవిత్రమును అనుభవించే నిమిత్తము అనేక విధములుగా ప్రాకులాడుతున్నాడు.

**ఆత్మసంయోగము, అనాత్మ వియోగములకొరకు సాధనలు చేయాలి**

**శ్రవణం కీర్తనం విష్ణోఃస్మరణం పాదసేవనమ్**
**అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్**

ఈ నవవిధమార్గములు ఆత్మాన్వేషణ సల్పుతున్నట్లుగా భావిస్తున్నారు. ఇది చాలా పొరపాటు. సాధనలవల్ల దైవము మనకు సంప్రాప్తి కాదు. ఈ సాధనలన్నీ అనాత్మను దూరము చేసే నిమిత్తము చేసేవి. అనాత్మ దూరమైనప్పుడు ఆత్మ సర్వత్రా ఉంటుంది. కప్పుకున్న నివురును తీసివేస్తే నిప్పు మనకు ప్రకాశిస్తూ ఉంటుంది. నీ సమస్త సాధనలు అనాత్మను దూరముచేసే నిమిత్తమై సలిపే కర్మలు. మేఘములు కదలిపోగా సూర్యుడు ప్రకాశిస్తాడు. సూర్యుని దర్శించే నిమిత్తమై మరొక సాధన చేయనక్కరలేదు. మనము సాధనలన్నీ ఆత్మ నిమిత్తమని భ్రమిస్తున్నాము. ఇది ఆత్మ నిమిత్తము కాదు. అనాత్మ వియోగమునుండి సంయోగమునకు పోవటము. ఆత్మసంయోగము, అనాత్మవియోగము రెండింటికోసం సాధనలు చేయాలి. కానీ మానవుడు ఈనాడు భగవంతుని అనేక విధములుగా స్తోత్రము చేస్తున్నాడు.

**సర్వులయందు ఉండిన భగవంతుడొక్కడే!**

**త్వమేవ మాతా చ పితా త్వమేవ త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ**
**త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ త్వమేవ సర్వం మమ దేవదేవ**

ఈ ప్రార్థనలేవీ సరైనదికాదు. 'ఓ భగవంతుడా! నీవే నా తల్లి, తండ్రి, నీవే బంధువు, నీవే నా మిత్రుడు, నీవే సర్వము' అని భావిస్తున్నాము. ఈ ప్రార్థనలు ఏ ఫలితమును మనకందిస్తున్నాయి? భగవంతుని నీకు భిన్నత్వము గావిస్తున్నాయి. నీవే తల్లి నీవే తండ్రి నేను వేరే. నీవే తల్లి నీవే

srisathyasaivachanamrutam

తండ్రి నీవే సర్వము అని ఈ బంధుత్వముచేత యింకా బంధింపబడిపోతున్నాము. తండ్రి పుత్రుడు కాదు, పుత్రుడు తండ్రికాదు. తండ్రి తండ్రే, కుమారుడు కుమారుడే! రెండూ ఒక్కటికాదు. 'నీవు తండ్రివి, తల్లివి', అని ప్రార్థించటము అమాయకత్వముగా ఉంటున్నాది. 'నీవే నేను, నేనే నీవు'. ఈ ప్రార్థన చాలా ఉత్తమమైనది. తత్త్వమసి, నీవే నేను. ఈ సంబంధబాంధవ్యములు ఏమీ మనలను బంధించవు. ఈ relationship ఎందుకు పెట్టుకోవాలి? సర్వులందు ఉండిన భగవంతుడొక్కడే! 'సర్వతఃపాణిపాదం తత్ సర్వతోక్షి శిరోముఖం'. అందరియందు ఉండిన నీకు, నాకు తల్లి తండ్రి ఎక్కడి సంబంధమిది? ఏకాత్మభావం. అదే 'మమాత్మ సర్వభూతాంతరాత్మ'. నీయందు, వారియందు, అందరియందు ఉన్నది ఒకే ఆత్మ. దీనికి కులము, మతము మొదలగు ఏ విధమైన భేదములు లేవు. దేశకాలప్రభావములకు ఇది కట్టుబాటుకాదు. అన్ని దేశములకు, అన్ని కాలములకు, అందరి ప్రజలకు, అన్ని మతములకు, అన్ని కులములకు ఒకే దైవము. దీనిని పురస్కరించుకొనే వేదము 'ఏకంసత్ విప్రాః బహుధా వదంతి' అన్నది. ఉన్నది ఒక్కటే, అనేకంగా భావిస్తున్నాము. ఈ భేదము ఎక్కడ వచ్చింది? ఉపాధి భేదముచేత ఈ విధమైన వ్యత్యాసములు అభివృద్ధిపరచుకుంటున్నావు. 'ఏకోహం బహుస్యాం' అంతా ఒక్కటే! అతను ఒక్కడే భగవంతుడు. అంతా అతనితో చేరినవారే! అందరియందు తానే ఉంటున్నాడు. అన్ని రూపములు తానే, అన్ని నామములు తానే! కేశవనామాలు చెబుతుంటారు. ఎన్ని నామాలు చెప్పినా ఒకే విగ్రహమే. మనం భ్రమలో పడిపోతున్నాం దినదినమునకు. ఈ భ్రమ ఉండినంతవరకు బ్రహ్మ దూరంగానే ఉంటాడు.

**జగత్తంతా బ్రహ్మమయమే!**

భ్రమను దూరముచేస్తే బ్రహ్మ మనమే అయిపోతాము. 'అహంబ్రహ్మాసి'. నేనే బ్రహ్మ. ఈ విధమైన స్థిరమైన విశ్వాసము భక్తులలో అభివృద్ధి కావాలి. శరీరములు భిన్నముగా ఉన్నాయి. కనుక, మనము భిన్నమైన భావమును అభివృద్ధి పరచుకుంటున్నాము. మనిషికి, మనిషికి చాలా వ్యత్యాసముంటున్నాది. అదే విధముగా మనసుకు, మనసుకు చాలా వ్యత్యాసముంటున్నాది. ఏ రీతిగా నీవు ఏకత్వాన్ని అనుభవించగలవు? మనిషికి, మనిషికి వ్యత్యాసముండినా మనసుకు, మనసుకు ఏకత్వము కావాలి. జగత్తంతా బ్రహ్మమయమే! సైంటిస్టులు చెబుతారు, 'ఎక్కడ చూచినా అణుశక్తియే' అని. దైవాన్ని ఆకారముగా పూజించటము,

srisathyasaivahini.org

దైవాన్ని ఆరాధన చేయటము కేవలము మూర్ఖత్వమంటున్నారు. ఎవరు మూర్ఖులో చక్కగా యోచించాలి. నిజంగా సైంటిస్టులే మూర్ఖులు. ఎట్లనగా ఈ జగత్తంతా స్వరూపముతో కూడినదే! ప్రతి అణువుకు స్వరూపముంటున్నాది. 'అణోరణీయాన్ మహతో మహీయాన్' అణువుకుకూడా రూపముంది. రూపములేనిది జగత్తులో లేనేలేదు.

**సర్వరూపధరం శాంతం సర్వనామధరం శివం**
**సచ్చిదానందరూపం అద్వైతం సత్యం శివం సుందరం**

అన్ని రూపములు భగవంతుడు ధరించినవే! దీనినే పురుషసూక్తమందు 'సహస్రశీర్షాపురుషః సహస్రాక్ష సహస్రపాత్' అంతా భగవంతుని స్వరూపమే! ఈ సత్యమును అనాదికాలమునుండి సక్రమముగా తెలుసుకోలేకపోవటంచేత మానవత్వము పశుత్వంగా మారిపోతున్నాది. చెప్పటం ఒకటి, చేయటం మరొకటి, అనుభవించటం మరొకటి అయిపోతున్నాది. ఇదికాదు మానవత్వము. Thoughts, words, actions ఒకటి కావాలి. అప్పుడే మనం మానవత్వమును ధరించిన వారమవుతాము. ప్రపంచమందు సర్వరూపములు భగవంతునివి అంటున్నాము. కానీ, భగవంతునికి రూపములేదంటున్నాము.

**కార్యకారణసంబంధమే జగత్తు**

నిర్గుణం, నిరంజనం, సనాతనం, నికేతనం, నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త, నిర్మల స్వరూపిణం' ఏమిటి అంతరార్థము? ఏకత్వము ఒకటి ఉండినప్పుడే భిన్నత్వమునకు విలువ వస్తుంది. ఒకటి పెట్టి దాని ప్రక్కన సున్న పెడితే 10 అయింది. యింకో సున్న పెడితే 100 అయింది యింకో సున్న పెట్టినప్పుడు 1000 అయింది. ఇంకో సున్న పెట్టినప్పుడు పదివేలు అయింది. ఈ విధంగా సున్నాలు పెట్టుకుంటూపోతే మిలియన్లు అయిపోతున్నాయి. ఈ సున్నాలకు విలువ ఎక్కడ? ఒకటి వల్లనే! One is hero, World is zero. ఈ World కు one నుండి విలువ వస్తున్నాది. దైవము ఒక్కడుండినప్పుడే అన్నింటికి విలువ వస్తుంది. దైవములేక జగత్తేలేదు. దైవము కారణస్వరూపుడు. World కార్యస్వరూపము. కార్యకారణ సంబంధమే ఈ జగత్తు. ఇట్టి దివ్యమైన ప్రకృతియందు మానవశరీరము ధరించిన వ్యక్తి తన తత్వమును తాను ఎందుకు

sri sathyasai vachanamrutam

గుర్తించుకోలేకపోతున్నాడు? ప్రతి అణువునందున్నది దైవత్వమే! అలాంటి అణుతత్త్వమే నేను అనే సత్యానికి మీరు రావాలి. ఇది నా దేశము, ఇది నా మనస్సు, ఇది నా చిత్తము అని ఈ విధంగా తెలుసుకుంటూపోతే ఏనాటికి నేనే దైవము అని గుర్తించగలవు? Body, mind, చిత్తము, బుద్ధి instruments, you are the Master. అదే ఆత్మ. ఈ ఆత్మ సర్వత్రా ఉంటున్నాది.

**కనిపించేదంతా దైవస్వరూపమే!**

బ్రహ్మ, ఆత్మ రెండూ ఒక్కటే! బృహత్స్వరూపమే బ్రహ్మ. విశాలమయ్యేదే బ్రహ్మ. సర్వత్రా వ్యాపించినదే బ్రహ్మ. ఇది ఆనాడే ప్రహ్లాదుడు చెప్పాడు. హిరణ్యకశిపుని కుమారుడు ప్రహ్లాదుడు. ప్రహ్లాదుని కుమారుడు విరోచనుడు. విరోచనుని కుమారుడు, ఈనాడు మనం పర్వదినం చేసుకుంటున్న బలిచక్రవర్తి. ఆ వంశమంతా పరమత్యాగస్వరూపమై వచ్చినది. ధర్మమూర్తులు, త్యాగమూర్తులు, ఆనందప్రియులు. అట్టి వంశమునుండి పరంపరముగా వస్తున్నాడు. విరోచనుడు తన రాజ్య పరిపాలనలో ఎంతనో త్యాగము చేస్తూ వచ్చాడు. ప్రజాసౌకర్యమే తన సౌకర్యముగా చూచుకున్నాడు. ఇంతకుముందే మినిష్టరు చెప్పాడు, 'జనసేవయే జనార్ధన సేవ' అని. సేవ ఆనాడు విరోచనుడు చేశాడు. తదుపరి విరోచనుని కుమారుడు బలి చక్రవర్తికూడా చేశాడు. మనం నేర్చుకోవలసినది ఏమిటి? అనేకమంది బుద్ధుని దగ్గరచేరి 'ఇంతకాలము మీరు సాధన చేశారుకదా దైవత్వము కొంత బోధించమ'ని చెప్పారు. అప్పుడు అతను మౌనం వహించాడు. దైవ విషయంలో తర్కవితర్కములకు ఎవరికి అవకాశములేదు. ఏమి తెలుసునని నీవు ఆర్గుమెంటుకి వస్తున్నావు? దైవము yes లోను ఉన్నాడు, no లోను ఉన్నాడు. ధర్మములో ఉన్నాడు, అధర్మములో ఉన్నాడు, సత్యములో ఉంటున్నాడు, అసత్యములో ఉంటున్నాడు. సర్వత్రా ఉన్న భగవంతుని గురించి ఏ విధంగా వాదోపవాదములు చేయటానికి వీలవుతుంది? నీవు ఈ విధమైన ఆర్గుమెంటుకు ఏమాత్రము ప్రయత్నము చేయవద్దు. కాలము వ్యర్థము. మూర్ఖత్వము. దైవము ధర్మస్వరూపము. దైవం సత్యస్వరూపము. దైవం అహింసా స్వరూపము. కనుకనే 'సత్యంవద, ధర్మంచర' అని భారతీయ వేదాంతము ప్రబోధిస్తూ వచ్చింది. 'ధర్మమును ఆచరించు, సత్యమును ఉచ్చరించు, అహింసను పాటించు; ఇదే దైవముయొక్క

sri sathyasai vachanamrutam

ప్రధానస్వరూపము' అన్నారు. మరికొంతమంది రామకృష్ణ పరమహంస దగ్గర చేరారు. 'అయ్యా! మీరు నిరంతరము దైవసేవయందు లీనమై ఉంటున్నారు. ఈ దైవమును మీరు చూచారా?' అని అడిగారు. ఆయన ఫక్కున నవ్వి 'ఇదుగో చూస్తున్నాను. నిన్నే దైవముగా చూస్తున్నాను. నాకంటి ఎదురుగా కనిపిస్తున్నావు. సర్వులు దైవస్వరూపులే! అయితే నీ దృష్టి వేరుగా ఉంటున్నాది. మీరందరు మానవులుగా భావిస్తున్నారు. ఇందంతా విశ్వముగా విశ్వసిస్తున్నారు. కనిపించేదంతా దైవస్వరూపమే!

**దైవముకొరకు పరితపిస్తే తక్షణం ప్రత్యక్షమవుతాడు**

నీవు చూస్తూకూడా చూడలేదని ఎట్లా చెప్పగలవు? అయితే నీకు దైవస్వరూపుడుగా ఎందుకు కనిపించటంలేదు. ఓ నరుడా! నీవు భార్యకోసం ఏడుస్తున్నావు. భర్తకోసం ఏడుస్తున్నారు. పదవులకోసం ఏడుస్తున్నారు. ధనంకోసం ఏడుస్తున్నారు. పేరుకోసం ఏడుస్తున్నారు. ప్రతిష్ఠలకోసం ఏడుస్తున్నారు. దైవంకోసం ఏడుస్తున్నారా? లేదు. దానికోసం ఏడ్చినట్లుగా దైవంకోసం ఏడ్చు, తక్షణం ప్రత్యక్షమవుతాడు. దైవము దగ్గరకు వస్తూనే part time devotion వస్తుంది. Wordly life లో full time devotion. ప్రాకృత జీవితమునకు దేనినైనా యివ్వటానికి సిద్ధముగా ఉన్నాడు. ఇదే వేదము చెప్పింది. 'నకర్మణా నప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానసుః' దేనిని మనం త్యాగం చేయాలి? భ్రాంతిని త్యాగం చేయాలి. ఇల్లు వాకిలి త్యాగము చేయనక్కరలేదు.

**ఆస్తి ఆలి వీడి అడవికేగుటకాదు**
**చిత్తమందు దుష్టచింతలు వీడుటే**
**త్యాగమగును అదియె యోగమగును.**

చిత్తమున చేరిన చెడ్డ గుణములు మనం వదలివేయాలి. అదే నిజమైన త్యాగము. ఈ త్యాగము ఎవరు పాటిస్తున్నారు? దీనిని మనం పాటించినప్పుడే యథార్థతత్త్వము మనకు అర్థమవుతుంది.

**ఆడినమాట తప్పనివాడు బలిచక్రవర్తి**

srisathyasaivachanamrutam

త్యాగములో ఎవరు అడ్డువచ్చినా మనము లెక్కచేయనక్కరలేదు. బలిచక్రవర్తి చూచాడు, వామనుడు వస్తున్నది. ఎవరు వచ్చినా అందరికి స్వాగతము చేస్తూ వచ్చాడు బలిచక్రవర్తి. వచ్చిన వామనునికి ఉన్నతాసనము ఇచ్చాడు. 'స్వామీ! మీరేమి కోరుతున్నారు?' అన్నాడు. 'నాకు ఏమీ అక్కరలేదు, మూడు అడుగులు స్థలము కావాలి', అన్నాడు. అప్పుడు బలిచక్రవర్తి 'ఏమిటిది? మూడు అడుగులు స్థలము అడగటానికి ఇంత దూరము రావలెనా? ఎక్కడైనా చిక్కుతాయి మూడు అడుగులు', అన్నాడు. 'కాదు కాదు', నేను అడిగిన మూడడుగులే ఇవ్వాలి' అన్నాడు వామనమూర్తి. వెనుక నుంచున్నాడు, శుక్రాచార్యుడు. ఈ రాజగురువు బలిచక్రవర్తియొక్క గురువు. 'బలిచక్రవర్తీ, ప్రభూ! ఇతను సామాన్యుడు కాడు. తక్షణమే పొరపడి దానమునకు ఏమాత్రము ఒప్పుకోవద్దు', అని సలహా యిచ్చాడు. 'పలికి బొంకుటకంటె పాపమున్నె'. దీనిని తప్పటానికి వీలుకాదు. గురువైనా సరే ఎవరైనాసరే. గురువునైనా త్యాగము చేస్తానుగానీ ఆడిన మాట తప్పను' అని దానం చేశాడు. అట్టి సత్యస్వరూపుడు బలి చక్రవర్తి. ఆడిన మాట తప్పనివాడు బలిచక్రవర్తి. అందువలననే ఈనాటి కేరళ ప్రజలు ఆనాటి బలిచక్రవర్తి ప్రభావము హృదయములో నాటుకొని ప్రతిసంవత్సరము అతని స్మృతి రీతిగా ఈ ఓణం జరుపుకుంటూ వస్తున్నారు.

### సత్యధర్మశాంతిప్రేమలు భగవంతుని స్వరూపాలు

మనము దేనిని ఆరాధిస్తున్నాము? సత్యమునే ఆరాధిస్తున్నాము. ఈ సత్యమే లేక దేనికీ విలువలేదు.

**సత్యధర్మ ప్రేమశాంతులు లేకున్న**
**విద్యలన్నియు నేర్చి విలువ సున్న**
**సత్యధర్మ ప్రేమశాంతులు లేకున్న**
**దానధర్మాల సార్థకత సున్న**
**సత్యధర్మ ప్రేమశాంతులు లేకున్న**
**పదవుల నేలిన ఫలము సున్న**
**సత్యధర్మ ప్రేమశాంతులు లేకున్న**

srisathyasai vahini amrutam

**బహుళసత్కార్యలాభంబు సున్న**
**మన సనాతనధర్మ హర్మ్యంబు నిలుప**
**గుణములివి నాల్గును పునాదిగోడలప్ప**
**ఇంతకన్నను వేరెద్ది యెరుక పరతు**
**సాధుసద్గుణగణ్యులౌ సభ్యులార!**

ఈ నాలుగు విలువలు మనం గుర్తించాలి. సత్యధర్మప్రేమశాంతులు. ఇవే భగవంతుని స్వరూపాలు. ఇవియే మానవుని విలువలు. సత్యం దైవము. ఊజితిశినీ రిరీ స్త్రంఈ. ఇక ధర్మము. 'రామో విగ్రహవాన్ ధర్మః'. దైవస్వరూపమే ధర్మము. శాంతి, శాంతి ఎక్కడ ఉంది? శాంతి ఎక్కడో బయటలేదు. బయట ప్రపంచములో ఉన్నవన్నీ చీలిబీలిరీ. కానీ యీ చీలిబీలి, శాంతి జగత్తులో సౌభాగ్యమైన ముత్యమువంటిది. ఆభరణము వంటిది. You are the Embodiments of Peace. ప్రేమ అనగా Love is God, live in Love. ప్రేమలేక ప్రాణమే లేదు. ప్రతి మానవునియందు ప్రధానమైన ప్రాణముగా నిల్చి ఉంది. అయితే దురదృష్టవశాత్తు ఈ ప్రేమను పెడమార్గము పట్టించుకుంటున్నారు. భార్యాభర్తలప్రేమ, తల్లిబిడ్డలప్రేమ, అన్నదమ్ములప్రేమ, అక్కచెల్లెంద్రప్రేమ, మిత్రులప్రేమ, బంధువులప్రేమ, ఈ విధంగా ప్రేమను పంచుకుంటున్నారు. ప్రేమను ముక్కలు ముక్కలు చేస్తున్నారు. కాదు, అన్నింటిని చేర్చి దైవప్రేమగా తీసుకో. చూడండి, అన్ని దారములు చేరటంవలన ఎంత రీశిజీళిదీవీ గా ఉంటున్నాది! ఒక్కొక్క దారము తీసేస్తే వ్రేళ్లతో త్రుంచివేయవచ్చు. అందరి ప్రేమ దైవప్రేమయే. 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ'. అందరూ దైవస్వరూపులే! స్నేహితులూ దైవస్వరూపులే! నీవే దైవము. ఆత్మ త్యాగముముందర మైత్రి వస్తుంది.

**శ్రవణం కీర్తనం విష్ణోస్మరణం పాదసేవనం**
**అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనం**

స్నేహము వచ్చినప్పుడు అన్నీ అక్కడే నిర్ణయమై పోతాయి.

**భగవంతుడొక్కడే నిజమైన స్నేహితుడు**

భగవంతునికి పూర్తి అర్పితము కావాలంటే స్నేహము కావాలి. మిత్రత్వము, మైత్రి పొందాలి.



sri sathyasaivachanamrutam

మైత్రి సత్త్వరజోతమో గుణముల ఏకత్వమే! నీవు మిత్రత్వము పొందాలి. You are my friend. God is my friend. Worldly friends pocketలో మనీ చూస్తారు. Father position చూస్తారు. Father position సరిగా ఉండి తన pocket లో money ఉంటుంటే, 'హలో! హలో!' అని చాలామంది friends వస్తారు. Pocket లో రూపాయినోటులేదు, father retire అయిపోయినాడు. అప్పుడు స్నేహితులు Good bye కూడా చెప్పరు. ఎక్కడి friends వీరు, worldly friends. నిజమైన friend ఎవరంటే God is the real friend. He is always with you, in you, around you, above you, below you. ఆ friend ఎప్పటికి నిన్ను విడిచిపోడు.

**బంధువులందరు వాకిటిదాకను వల్లకాటికిన్ వత్తురుగా**
**బంధమణచి నినుబాయని ఆపద్బంధువు భగవన్నామమెరా!**

ఆపద్బంధువు ఒక్కడే భగవంతుడు. ఆయన నీవు ఎక్కడకు వెళ్లినా వెంట వస్తున్నాడు. నీ వెంట జంట ఇంట కంట ఉంటున్నాడు. అలాంటి friendship మనం సంపాయించుకోవాలి. బలిచక్రవర్తి ప్రీతిగా భావించి అర్పితముగావించుకున్నాడు. ధనకనక వస్తు వాహనాదులు దానము చేసేవారున్నారు. భూమి దానము చేయవచ్చు. అన్నము దానము చేయవచ్చు. వస్త్రము దానము చేయవచ్చు. కానీ బలిచక్రవర్తి అట్లు చేయలేదు. తననే తాను దానం చేసుకున్నాడు. అది నిజమైన గొప్ప విలువ. ఏవో మూడు అడుగులు ఇచ్చాడు అనికాదు. తననే ఇచ్చుకున్నాడు. ఏమైన చేసుకో! నన్ను నేనే ఇచ్చుకుంటున్నాను, అన్నాడు.

**ఏ హృదయంబునొసగితివో ఈశ నాకు**
**మగిడి దానినే అర్పింతు మహితమూర్తి**
**పరగ వేరేమితెత్తు నీ పాదార్చనమునకు**
**అంజలి ఘటింతు అందుకోవయ్య నీవు.**

నీకు ఏమి తెచ్చేది నేను? గంగాజలము తెస్తామనుకుంటే గంగనీవే! చెట్టు పూలు తెచ్చి అర్పితము చేద్దామంటే ఆ పూలు పుట్టించిది ఎవరు? నీవే! ఏదైనా మార్కెట్టులో ఫలములు తెచ్చి అర్పిద్దామా అంటే ఆ ఫలములు ఏ చెట్టుకు పుట్టాయి? అందువల్లనే వేదాంతము పూర్తి అంతరార్థము ప్రబోధిస్తూవచ్చింది.

srisathyasaivachanamrutam

**పత్రమో, పుష్పమో, ఫలమో, తోయమో**
**భక్తి కలిగినవానికి వశుడవుట సత్యమైన**
**నీవు ఈ తులసీదళమునకు తూగుదువుగాక!**

ఏమిటి ఈ పత్రము? బిల్వపత్రమా, మారేడు పత్రమా, తులసి పత్రమా? కాదు, కాదు. పత్రము అనగా దేహము. పుష్పము అనగా ఏ చామంతి పూవో, మల్లెపూవో, బంతిపూవో కాదు. నా హృదయపుష్పమే నీ కర్పితము. ఫలమనగా అరటిపండో, జామపండో, కమలాపండో కాదు, తనకు ఇవ్వవలసినవి. మనోఫలము. తోయమో-గంగాజలమో, ఇతర నదీ జలమో, ఏ నూతి నీరోకాదు. ఆనంద బాష్పములు నీకు అర్పితము. ఇవన్నీ ఈ జీవిత వృక్షములో పుట్టినవి. ఏ వృక్షములోనో పుట్టినవికావు, ఇవన్నీ. దేహమే ఒక వృక్షము. హృదయమే పుష్పము. మనస్సే ఫలము. ఆనందమే జలము. ఇవన్నీ దేహములో పుట్టినవే! 'నన్ను నేను ఇచ్చుకుంటున్నాను', అన్నాడు బలిచక్రవర్తి. ఇంతకంటే ఏమి కావాలి? ఇంతకు మించినది మరొకటి లేదు. ఏదైనా వస్తువు యిస్తే కొంతకాలము ఉండవచ్చు, పోవచ్చు.

**శీలములేని కీర్తి ఉండి ప్రయోజనము లేదు**

బలిచక్రవర్తి కీర్తి ప్రతిష్ఠలు ఎంతయో పెరుగుతూ వచ్చాయి. భగవంతుని దర్బారునందు జయవిజయులుగా ఉన్నవారు బలిచక్రవర్తి ముత్తాతలు. వారే హిరణ్యకశిపు హిరణ్యాక్షులుగా పుట్టారు. ఆ హిరణ్యకశిపుని కుమారుడే ప్రహ్లాదుడు. ఈ ప్రహ్లాదుని విషయము చాలావరకు పిల్లలకు తెలియాలి. Character అంటే ఒక్క ప్రహ్లాదునికే తగినది. ఒకానొక సమయంలో ప్రహ్లాదుని ఓడించి స్వర్గమును ఇంద్రుడు అనుభవిస్తూవచ్చాడు. తిరిగి ఇంద్రుని జయించి ప్రహ్లాదుడు స్వర్గాన్ని అనుభవిస్తూ వచ్చాడు. ఈ ఇంద్రుడు చాలా బాధపడ్డాడు. చిక్కిపోయాడు. పురోహితుని పోయి అడిగాడు, 'స్వామీ! తిరిగి నా రాజ్యము నాకు ఎలా వస్తుంది? ఏదైనా ఒక మార్గము బోధించమ'న్నాడు. 'ఇప్పుడు విశ్వజిత్ అనే యజ్ఞము చేస్తున్నాడు ప్రహ్లాదుడు. ఆ విశ్వజిత్ యజ్ఞములో కోరిన వారికంతా దానము ఇస్తాడు. సమయము చూచుకొని నీవు వెళ్లు అక్కడకు' అన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషము ధరించాడు. ప్రహ్లాదుని దగ్గరకు వెళ్లాడు. 'అయ్యో బ్రాహ్మణుడు వచ్చాడు! అయ్యా దయచేయండి; మీకు ఏమి కావాలని' కోరాడు. ఇంద్రుడు

'నాకు నీ శీలం' కావాలన్నాడు. 'నా శీలముతో నీవు ఏమి చేయగలవు? దానివల్ల నీకు వచ్చిన ఉపయోగం ఏమిటి?' అని అడిగాడు, ప్రహ్లాదుడు. 'అదంతా నీకు అనవసరం. అడగమన్నావు, నేను అడిగాను. ఆ శీలము నాకు అవసరమో కాదో నీకు చెప్పనక్కరలేదు నీ విశ్వజిత్ యాగములో అడిగిన వారికి దానము ఇవ్వటమే నీ కర్తవ్యము. నేను అడిగినది ఇస్తావా ఇవ్వవా?' అని నిలదీశాడు, ఇంద్రుడు. 'ఇచ్చాను' అని ధారపోశాడు. ఒక 5 నిమిషములలోపలనే ఈ ప్రహ్లాదునినుండి ఒక జ్యోతి బయలుదేరిపోయింది. ఆ జ్యోతిని చూశాడు ప్రహ్లాదుడు. 'ఎవరు నీవు, నానుంచి వచ్చావు?' అని అడిగాడు. ఆ జ్యోతి నమస్కరించి 'ప్రహ్లాదా! నేను నీ శీలము. ఇంతకాలం నీలో నేను ఉండినాను. నీ కీర్తి ప్రతిష్ఠలు అభివృద్ధి గావించాను. ఈనాడు నన్ను మరొకరికి ధారపోస్తున్నావు. నేను వెడుతున్నాను' అన్నాడు. ఈ శీలము ఎప్పుడు ఆ ఇంద్రునితో బయలుదేరెనో మరి 5 నిమిషములలో సుందరమైన ఒక గొప్ప తేజోవంతుడు బయటకొచ్చాడు. చూచాడు ప్రహ్లాదుడు. 'ఎవరు మీరు' అని అడిగాడు. 'చక్రవర్తిగా ఉంటున్నారే! ప్రహ్లాదా! నేను నీకీర్తిని. శీలము లేనప్పుడు కీర్తి ఉండి ప్రయోజనంలేదు. ఇంతకాలము శీలము సేవచేసుకుంటున్నాను. శీలముపోయింది కనుక అతనితోబాటే నేను వెడుతున్నాను' అన్నాడు. తరువాత కొంతసేపటికి ఒక సుందరమైన స్త్రీ అతనినుండి బయలుదేరివచ్చింది. చేతులతో మొక్కి 'తల్లీ మీరెవరు?' అని అడిగాడు. 'ప్రహ్లాదా! శీలము, కీర్తి పోయింది. రెండూ పోయిన తరువాత రాజ్యలక్ష్మిని నేను వెడుతున్నాను' అంది. సులభంగా ఇంద్రుడు రాజ్యలక్ష్మిని తీసుకుపోయాడు. అప్పుడే ప్రహ్లాదుడు రాజ్యభ్రష్టుడైపోయాడు. ఒక్క శీలములోపలనే కీర్తి, రాజ్యలక్ష్మి, సంపద, సర్వము ఉంటున్నాయి. అందుకోసమే భగవంతుని 'షడైశ్వర్య సంపన్నుడు' అన్నారు. ఐశ్వర్యము, ధర్మము, యశస్సు, సంపద, జ్ఞానము, వైరాగ్యము ఒక్క దైవముతో కూడినవి. ఎప్పుడు ఈ శీలము పోతుందో అప్పుడే ఈ ఆరు అంతర్ధానమైపోతాయి. ఏమిటి మన ఐశ్వర్యము? జ్ఞానైశ్వర్యము, ప్రేమైశ్వర్యము, ధర్మైశ్వర్యము ఈ ఐశ్వర్యములు ఈ విధంగా ఉంటాయి.

**స్వార్థ, స్వప్రయోజనములు లేనివాడు భగవంతుడొక్కడే!**

ప్రహ్లాదుడు గొప్ప శీలపురుషుడు. అప్పుడు ప్రహ్లాదుడు వివాహము చేసుకున్నాడు.

sri sathyasai vahamrutam

విరోచనుడనే కుమారుడు కలిగాడు. ఈ విధంగా ఆధ్యాత్మిక అంతరార్థములతో ఈ శీలతత్త్వమును చక్కగా విచారము చేసుకోవాలి. ఈ శీలము దైవమునకే ఎందుకంటే దైవము నిస్వార్థస్వరూపుడు. ఈ పరమాత్ముడు ఏ కార్యనిమిత్తము ఆశించేవాడు కాదు. స్వార్థము, స్వప్రయోజనము లేనివాడు దైవం ఒక్కడే గానీ జగత్తులో అందరికి స్వార్థము, స్వప్రయోజనం ఉంది. ఒక తల్లి తన రక్తమునుబట్టి బిడ్డను ప్రేమిస్తుంది. తండ్రి దేహసంబంధమైనవాడు కనుక ప్రేమిస్తున్నాడు. భగవంతునికి ఏ relationship లేదు. Heart to heart, love to love. ఎట్టి స్వార్థము ఆశించేవాడు కాదు. అట్టి దైవమునకు మాత్రమే అర్పితము కావాలి. ఇట్టి సత్యనిత్యమైన ప్రబోధలు ఆనాడు బలిచక్రవర్తి చాటుతూ పోయాడు. 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ'. ఎంతవరకు చెప్పారు? తల్లి, తండ్రి, గురువు. తనకు ప్రియమైన రామచంద్రుని అరణ్యమునకు పంపించి తనకు పట్టాభిషేకము చేయాలని దురుద్దేశముతో రామచంద్రునికి బాధ కలిగించింది కైక. కనుక, 'తల్లి ముఖంకూడా చూడను' అన్నాడు, భరతుడు. దైవమును దూరముగావించిన తల్లి తల్లియా? కాదు.

## దైవముకొరకు దేనినైనా త్యాగము చేయవచ్చును

దైవవిషయములో విరుద్ధమైన మార్గానికి వస్తే తల్లినైనా త్యజించవచ్చు. ఇంక తండ్రియైన హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుని నిరంతరము అనేక రకములుగా బాధించి నారాయణ నామాన్ని స్మరించవద్దని ప్రబోధిస్తూవచ్చాడు. అప్పుడు 'తండ్రినైనా వదలుతానుగానీ నారాయణుని నేను వదలను' అన్నాడు ప్రహ్లాదుడు. తండ్రిని త్యజించి దైవాన్ని స్మరించాడు, ప్రహ్లాదుడు. బలిచక్రవర్తి 'దైవానికి ఏమైనా ఇస్తాను, గురువునైనా త్యజిస్తాను' అన్నాడు. దైవముకోసం ఏమైనా త్యాగము చేయవచ్చును. తులసిదాసు కాలములోనిదే భక్తమీరా. ఒకనాడు మహారాణా 'నీవు నా మందిరము వదలిపొమ్మ'న్నాడు. 'పతియే దైవము. పతియే నాగతి. అలాంటి పరిస్థితిలో పతిని ఏరీతిగా వదలటం?' అనే సందేహం వచ్చింది మీరాబాయికి. తాను ద్వారకకు పోయే ముందుగా ఏ విధంగానైనా ఈ విషయము పరిష్కారముకావాలి. అందుకని రాజభటులలో ఒకరిని పంపించింది, తులసిదాసు దగ్గరకు. ఆ సమయములో చిత్రకూట పర్వతముపై నున్నాడు తులసిదాసు. 'స్వామీ! నేను ఈ పరిస్థితిలో ఏమి చేయటం

srisathyasaivachanamrutam

మంచిది? భర్తను త్యజించటమా లేక దైవాన్ని త్యజించటమా?' అని అడగమన్నది. అప్పుడాయన చెప్పి పంపిచాడు: 'నీవు భర్తనైనా త్యజించు. కానీ, దైవాన్ని త్యజించవద్దు' అని. ఇంతలో ఆమెకు తన లోపలినుండి ఒక వార్త వినిపించింది, 'చల్‌రేమన్ గంగాయమునా తీర్'. ఏ ప్రయాగో పోవాలని, టిక్కట్టు బుక్ చేసుకోవాలని ఏమీ పెట్టుకోలేదు. ఇడా, పింగళ మధ్యస్థానమే భ్రూమధ్యస్థానము. అదే యమునాతీర్. 'గంగాయమునా నిర్మలపానీ శీతలహోవే శరీర్. చల్‌రే మన్! మోరమకుట పీతాంబరధారి కుండల రజితశరీర్'. గంగాయమునా రెండింటికి సంగమము ప్రయాగ. రేచక, పూరక, కుంభకములయొక్క స్థానమే ప్రయాగస్థానము. అలాంటి రీతిగా త్యాగము చేసింది మీరా. దైవానికి విరుద్ధమైన మార్గము ఎవరు చెప్పినా మనము ఏమాత్రము వినకూడదు. 'ఆకాశము నెత్తిపైకూలినా ఏమైనా దైవమును వదలను' అని ప్రతిజ్ఞ తీసుకోవాలి. అగ్ని చేతిలో పెట్టుకుని మండుతున్నా దైవాన్ని నీవు వదలకూడదు. దివిభువిగాను, భువిదివిగాను మారినా దైవాన్ని మార్చకూడదు.

### భగవంతునియందు విశ్వాసమే నిజమైన రక్ష

ఎలాంటి పరిస్థితియందైనా దైవవిశ్వాసము గట్టిగా ఉంటుండాలి. ఆ విశ్వాసమే నిజమైన రక్ష. యుద్ధానికి పోతున్నాడు, అభిమన్యు కుమారుడు. నమస్కారము చేశాడు తల్లియైన సుభద్రకు. కానీ ఆమె ఏడుస్తుంది. ఆ సమయంలో అర్జునుడు యుద్ధానికి పోయాడు. అర్జునునికి సహాయముగా ఉంటుండాలని నకులసహదేవులు వెళ్లారు. భీముడు అన్నింటిని కాపాడుకుంటూ సమస్తములో ఉంటున్నాడు. ధర్మజుడు ఒక్కడే ఉంటున్నాడు. కుమారుడు వచ్చాడు. పెదనాన్నను permission యిమ్మని కోరాడు.

**తామర మొగ్గరంబు బలదర్పిత శాత్రవ గర్వ భంజనో**
**ద్ధాముడు కుంభజుండు మరి దానిని పన్నిన వాడు భీష్మ సం**
**గ్రామము భార్య గర్భవతి కాలమెటుండునో చెప్పలేము మీ**
**మామయు తండ్రి లేరిచట మానుము నీ తలపింక పుత్రకా!**

అభిమన్యునితో ఆవిధంగా చెప్పాడు, 'నీ భార్యగర్భవతి. నీ మామ కృష్ణుడు దగ్గరలేదు. నీ తండ్రి అర్జునుడు దగ్గరలేదు. కాలము ఎటుండునో చెప్పలేము. కనుక నీ తలంపు మానుకో'మని

sri sathyasai vacanamrutam

చెప్పాడు, ధర్మజుడు. కోపము వచ్చింది అభిమన్యునికి.

**వెఱువక కుంభజాతి కురువీరులపై మృగరాజువోలె నే**
**నుఱుకుచునుండ ఖండనికరోన్నత దివ్యమహాస్త్రపంక్తి నిం**
**బఱుపుచు గెల్చి రమ్ము సుత భద్రము నీకగునంచు పల్కకీ**
**తెఱగున పోకుపోకుమని తీవ్రతనాపుట నీకు పాడియా!**

'పెదనాన్నా! ఇది నీకు ధర్మమా? చస్తే చస్తాను. శత్రువులపై నీవు సింహమువలె పోయి చీల్చి చెండాడి విజయాన్ని తీసుకుని రమ్మని నాకు చెప్పవలసిన పెద తండ్రి పోకు పోకుమని చెప్పుట పాడియా!' అని ప్రశ్నించాడు. ఆనాటి విద్యార్థుల తత్త్వము పరాక్రమము. కుటుంబ గౌరవముకొరకు పాటుపడుతూ వచ్చారు. ప్రహ్లాదుడుకూడను అంతే! ఇంతటి గొప్ప త్యాగమునకు పూనుకున్న వ్యక్తులు, ఆనాటి వ్యక్తులు. తల్లి దగ్గరకు వచ్చి కాళ్లకు నమస్కరించాడు. ఆమె ఏమి చేస్తుంది? శిరస్సుపై చేయి ఉంచి దీవించింది:

**తారకాసురుని దోర్దర్ప మణచువేళ**
**గౌరి తనయు కిడ్డ వీర రక్ష**
**శంబరాసురుని జంపగా చనువేళ**
**భార్గవి సుతు కిడ్డ భవ్య రక్ష**
**మాతృ దాసీత్వము మాన్ప నురుకువేళ**
**వినత పుత్రు కిడ్డ విమల రక్ష**
**జనకు మాట గావ వనికి నేగెడువేళ**
**తల్లి రఘువు కిడ్డ ధర్మ రక్ష**
**అట్టి శ్రీరక్ష ఘనరక్ష యజ్ఞరక్ష**
**రక్షలందున దివ్యమౌ శ్రీరామరక్ష**
**తోడు నీడై నిన్ను కాపాడుగాక!**

ఇన్ని రక్షలిచ్చి పంపించింది తల్లి. ఎన్ని రక్షలిచ్చినా దైవరక్ష లేకపోతే అన్ని రక్షలు నిరుపయోగమే!

**దైవబలమునకు మించిన బలములేదు**

ఎన్ని బలములుండినా దైవబలము లేకపోతే ప్రయోజనములేదు. రామాయణములో హనుమంతుని బలమునకు సాటి మరొకటిలేదు. ఇంక భారతములో భీమునికున్నంత బలము మరొకటిలేదు. ఇక, దైవబలము ఎంత గొప్పది? ఒక్క క్షణములోపల భూమిని ఆడిస్తున్నాది, భూకంపముగా! ఒక్క క్షణములో కుంభవర్షము కురిపించి జలమయము అయిపోతుంది, భూమి అంతా. ఒక్క సూర్యుడు జగత్తులో వెలుతురునందిస్తున్నాడు. కాబట్టి, దైవబలము ఎంతో గొప్పది.

**భుజబలంబు మంచి బుద్ధిబలంబుండి**
**దైవబలంబులేక దీనుడయ్యె**
**కర్ణుడంతటివాడు కడపటికేమయ్యె**
**మరువబోకుడిట్టి మంచిమాట.**

మన భుజబలము, దేహబలము, ధనబలము, జనబలము ఈ బలములు కాదు ముఖ్యమైన బలములు. దైవబలము, ధర్మబలము. ఏ సాధన చేసినా చేయకపోయినా 'అహం బ్రహ్మాస్మి' అనే భావము నీవు నిరంతరము స్మరించుకుంటూ పో! 'బ్రహ్మవిత్ బ్రహ్మైవభవతి'. నీవే బ్రహ్మ అయిపోతావు. నీవు లేనిపోని సంబంధములు పెట్టుకోకు. నేను, నీవు ఒక్కటే! అదేదైవత్వము. ఆయొక్క దైవత్వమునకు మనం ప్రాకులాడాలి. ఎన్ని భజనలు చేసినా, ఎన్ని పూజలు చేసినా, ఎంత జపము చేసినా, ఎన్ని విధములైన యజ్ఞయాగాది క్రతువులు చేసినా, ఇవన్నీ మానసిక తృప్తికోసమే! మనస్సు ఎప్పుడూ చంచలమైనది. మనస్సు తృప్తికోసం మీరు పోకూడదు. ఆత్మతృప్తికి నీవు ప్రయత్నించాలి. ఆ conscience యే చిత్తము. అదే awareness. అలాంటి పవిత్రమైన జ్ఞానతత్త్వమును మనం పొందాలి. సత్‌చిత్ ఆనందములో సత్-being, చిత్-awareness. ఈ రెండింటి ఏకత్వము ఆనందము. దానిని మనము నిరంతరము స్మరిస్తూ రావాలి. దానిని నిరంతరము భజిస్తూరావాలి.

**(తేదీ 27-08-1996న కుల్వంత్ హాలులో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam